





స్టార్ త్రినేత్రం

PRGI NO : TGTEL /25/A0438

అనుక్షణం అక్షరసత్యం

తెలుగు దినపత్రిక



వరంగల్ | సంపుటి : 1 | సంచిక : 199 | ఎడిటర్ : డీ.శివకృష్ణ | బుధవారం, 24-12-2025 | పేజీలు: 4 | వెల: 2

WARANGAL VOL-1 ISSUE-199 Editor: D.SHIVAKRIHSNA WEDNESDAY, 24-12-2025 Pages: 4 Price: 2


# 3 నెలలకోసారి వారి పనితీరుపై సమీక్షిస్తా

## సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:**

అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (Revanth Reddy)అన్నారు. సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావని సీఎం అన్నారు. ప్రతి నెలా కార్యదర్శుల పనితీరుపై సీఎస్ సమీక్షిస్తారని తెలిపారు. ప్రతి నెల కార్యదర్శులు.. సీఎస్‌కు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రతి 3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై స్వయంగా సమీక్షిస్తానని సీఎం చెప్పారు.

''అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకం. అభివృద్ధి విషయంలో సమన్వయం కోసం మెకానిజం ఉండాలి. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయ్యింది. రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం.. ప్రణాళికలు రూపొందించుకున్నాం. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ పాలసీలు లేవు. దీంతో అనేక సమస్యలు వచ్చాయి. ముఖ్యమైన విభాగాలకు పాలసీలు తీసుకొచ్చాం. తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధానాలతో ముందుకెళ్తున్నాం. గొప్ప కార్యాచరణ అమలుకు అధికారుల సహకారం ఉండాలి'' అని సీఎం అన్నారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఉపసర్పంచ్ చెక్ పవర్ రద్దు కాలేదు

## మంత్రి సీతక్క క్లారిటీ



**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :**

ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దుపై కొనసాగుతున్న ప్రచారానికి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ముగింపు పలికారు. ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దు అంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అన్నారు. ప్రభుత్వం అలాంటి నిర్ణయం ఏదీ తీసుకోలేదని సీతక్క స్పష్టం చేసారు. ఉప సర్పంచ్ ల అధికారాల విషయంలో జరుగుతున్నా అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కోరారు. సోషల్ మీడియాలో లేదా ఇతర మీడియా వేదికల్లో ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభఉత్వం కట్టుబడి ఉన్న నేపథ్యంలో ఇలాంటి నిర్ణయానికి తావులేదని సీతక్క క్లారిటీ ఇచ్చారు. కాగా సీతక్క ప్రకటనపై ఉప సర్పంచులు ఊపిరి పీల్చుకున్నారు.

# దృష్టి మళ్లించడానికే నోటీసుల డ్రామా : కేటీఆర్



**స్టార్ త్రినేత్రం, నల్లగొండ :**

సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలనలో మీడియాకు లీకులు.. ప్రత్యర్థులపై కేసులు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ మద్దతుతో కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను కేటీఆర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నదీ జలాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అవగాహన శూన్యమని, సాగునీటి మంత్రులది అంతులేని అజ్ఞానమని వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సహకారసంఘాల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. ''రెండేళ్లుగా రోజుకో కేసు అంటూ మీడియాకు లీకులు ఇస్తున్నారు తప్ప.. ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని కూడా చేయలేదు. చిట్ చాట్‌ల పేరుతో వెనుక దాక్కోవడం కాదు.. కెమెరాల ముందుకొచ్చి మాట్లాడే ధైర్యం సీఎంకి లేదు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు. ప్రజల దృష్టి మళ్లించడానికే నోటీసుల డ్రామా? అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సహా 420 హామీలను అమలు చేయలేక రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు'' అని కేటీఆర్ విమర్శించారు.

# సాధన చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదు: హైడ్రా చీఫ్

**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :**

యువ ఆపద మిత్రులు సిద్ధమయ్యారు. హైడ్రా(Hydraa)లో వారం రోజుల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఆపద సమయంలో ఎలా తనను తాను రక్షించుకోవాలో.. చుట్టు పక్కల వారిని ఎలా కాపాడాలో తెలుసుకున్నారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మొదటి రెస్పాండెంట్‌గా ఎలా స్పందించాలో అవగాహన తెచ్చుకున్నారు. హైడ్రా ఆధ్వర్యంలో యువ ఆపద మిత్ర శిక్షణ పూర్తి చేసుకున్న 78 మంది వాలంటీర్లకు మంగళవారంహైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్(AV Ranganath) ధ్రువపత్రాలను అందజేశారు. NDMA (నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ) ప్రారంభించిన యువ ఆపద మిత్ర పథకంలో భాగంగా నిజామాబాద్‌లోని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంపికైన 78 మంది వాలంటీర్లకు గత బుధవారం హైడ్రాలో శిక్షణ ప్రారంభమైన విషయం విధితమే. వారం రోజుల శిక్షణ పూర్తయిన సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వారితో మాట్లాడారు. శిక్షణ ఎలా జరిగింది.. ఏం నేర్చుకున్నారో నేరుగా వారినే అడిగి తెలుసుకున్నారు.

**సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదు..**

సాధన చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదని యువ ఆపద మిత్ర వాలంటీర్లకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. వారం రోజుల హైడ్రా శిక్షణలో నేర్చుకున్న అంశాలతో పాటు.. మీరు



గొప్ప వ్యక్తులుగా ఎదిగేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవడంలో కూడా పూర్తి అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మీరంతా యువ ఆపద మిత్రులు.. మీ ప్రత్యేకతను చాటాలని సూచించారు. ప్రమాద సమయంలో గందరగోళానికి గురి కాకుండా.. తక్షణ సహాయకులుగా రంగంలోకి దిగాలన్నారు.

▶ మిగతా 2లో

# కాంగ్రెస్ పై కేసీఆర్ విషం కక్కుతున్నారు : భట్టి విక్రమార్క



**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపైబీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజల కోసమేనని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయడం లేదని స్పష్టం చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించేందుకు ఏడాదికి

▶ మిగతా 2లో

# ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం: సీపీఐ నారాయణ



**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :**


మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరును రద్దు చేసి, దాని స్థానంలో జి.రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తోందని సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే. నారాయణ ఆరోపించారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సీపీఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొత్త చట్టం తీసుకువచ్చి, ఖర్చులో 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనలు రూపొందించిందని, ఇది రాష్ట్రాలు భరించలేని భారమని నారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 28 లక్షల కోట్ల రూపాయలను సంపన్న కుటుంబాలకు పారుబకాయల పేరుతో ఖర్చు చేసి, పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన విమర్శించారు. పార్లమెంటులో బీజేపీ అనుకూల బిల్లులను బలవంతంగా ఆమోదింపజేస్తోందని తెలిపారు.

# KCR పదేళ్ల పాలనలో మెదక్ వైపు చూసిందే లేదు : ఎంపీ రఘునందన్ రావు

**స్టార్ త్రినేత్రం, మెదక్ :**

కేసీఆర్ ను పాలమూరుకు ఎంపీగా గెలిపిస్తే 5 ఏళ్లలో 5 సార్లు పాలమూరు పోలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. మెదక్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ తరఫున గెలుపొందిన సర్పంచులను, ఉప సర్పంచ్ లను జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తానని ఇంతవరకు చేయలేదన్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ ఒక్కరోజు మెదక్ కు రాలేదని, రేపటి నుంచి జిల్లాలు తిరుగుతా అని అనడం గమ్మత్తుగా ఉందన్నారు. కొడుకు తో, అల్లుడితో అయిత లేదని ఈ మధ్య కేసీఆర్ బయటకు వచ్చారన్నారు. పదేళ్ల పాలనలో గజ్వేల్ కు ఎన్ని నిధులు తీసుకెళ్ళావు, పాలమూరు కు ఎన్ని ఇచ్చావో చెప్పిన తరవాతే కేసీఆర్ పాలమూరు కు వెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చమరగీతం పాడుతామనీ జోస్యం చెప్పారు.

సర్పంచ్ గా ప్రజల మన్నలను పొందాలని, గెలిచిన సర్పంచ్ లకు ఎంపీ నిధుల నుంచి ఒక్కో గ్రామానికి 20 లక్షలు కేటాయిస్తానన్నారు. నేను దుబ్బాక లో ఎమ్మెల్యే గా ఓడిపోతే మెదక్ ఎంపీగా గెలిపించారని, ఓడిన నాయకులు అసంతృప్తి పడవద్దని సూచించారు. రాబోయే మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో



సత్తా చాటుతామన్నారు. భారతదేశంలో 4 వేల మందికి పైగా బీజేపీ ఎమ్మెల్యే లు గెలిచారని, దక్షిణాది రాష్ట్రాల ఎంపీ లను ఇంకా బాగా పని చేయాలని ప్రధాని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ బొక్క నరసింహ రెడ్డి, జగిత్యాల ఇంచార్జీ గడ్డం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, సురేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్, మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నటుడు శివాజీకి మహిళా కమిషన్ నోటీసులు

**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :**



సినీ నటుడు శివాజీ ఇటీవల ధండోరా సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో మహిళల వస్త్రధారణపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై తెలంగాణ మహిళా కమిషన్ సీరియస్ అయింది. శివాజీ వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించాయనే ఆరోపణలపై సుమోటోగా కేసును స్వీకరించి విచారణ ప్రారంభించింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వ్యాఖ్యలలో మహిళల పట్ల అవమానకర ధోరణి ఉందని నిర్ధారించిన కమిషన్, తెలంగాణ మహిళా కమిషన్ చట్టం 1998 సెక్షన్ 16(1)(b) ప్రకారం శివాజీకి నోటీసులు జారీ చేసింది. డిసెంబర్ 27 ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని మహిళా కమిషన్ కార్యాలయంలో స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని, సంబంధిత ఆధారాలు తీసుకురావాలని ఆదేశించింది. కాగా ఈ ఘటనపై శివాజీ ఇప్పటికే క్షమాపణలు చెబుతూ వీడియో రిలీజ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ పై కేసీఆర్ విషం కక్కుతున్నారు : భట్టి విక్రమార్క



రూ.12,500 కోట్లను విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమని, తోలు తీస్తామని చేసే వ్యాఖ్యలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్ మీడియా సమావేశాల్లో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. బయట ఇన్ని మాటలు మాట్లాడుతున్న కేసీఆర్.. అసెంబ్లీకి రావడానికి మాత్రం భయపడుతున్నారని ఆరోపించారు.

## సాధన చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదు: హైడ్రా చీఫ్

తర్వాత వివిధ విభాగాలకు చెందిన వారితో సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే క్షేత్ర స్థాయిలో పరిస్థితులను కూడా ఈ శిక్షణలో భాగం చేశామన్నారు. తోటివారికంటే మీరు ముందుండడమే కాదు.. సహచరులకు కూడా అవగాహన కల్పించి ఆపద సమయంలో మీతో కలసి పని చేసేలా సిద్ధం చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు. జిల్లాల్లో కూడా ఇలాంటి శిక్షణ ఉంటే బాగుంటుందని విద్యార్థినులు చేసిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరికీ ఈ శిక్షణ అవసరముందని చెప్పారు.

### వారం రోజుల శిక్షణ ఇలా సాగింది..

హైడ్రా కమిషనర్ ఆదేశాలమేరకు.. యువ ఆపద మిత్ర వాలంటీర్లకు క్షేత్ర స్థాయిలో కూడా పలు విషయాలపై అవగాహన కల్పించామని హైడ్రా అధికారులు వివరించారు. అగ్ని ప్రమాదంలో ఒకే ఇంట్లో 17 మంది ప్రాణాలు కోల్పోయిన పాతబస్తీ గుల్జార్ హౌస్ ప్రాంతానికి తీసుకెళ్లామన్నారు. బతుకమ్మ కుంటలో బోటు ద్వారా వరదల్లో చిక్కుకున్నవారిని ఎలా కాపాడాలో, ప్రథమ చికిత్స ఎలా అందించాలో వివరించాం. వంటింటి ప్రమాదాలతో పాటు అగ్ని ప్రమాదాల నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రాక్టికల్‌గా చెప్పామన్నారు. వాతావరణ శాఖ కార్యాలయానికి తీసుకెళ్లి.. వాతావరణ సమాచారాన్ని ఎలా అర్థం చేసుకోవాలి.. ఐసీసీసీ(కమాండ్ కంట్రోల్ రూం)లో తెలంగాణ వ్యాప్తంగా నిఘా వ్యవస్థ ఎలా పని చేస్తోందనే విషయాలు చూపించామని చెప్పారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, అడిషనల్ కమిషనర్ ఆర్. సుదర్శన్, ఆర్ ఎఫ్ వో జయప్రకాష్, డీఎఫ్‌వో గౌతమ్, ఏడీఎఫ్‌వో మోహనరావుతో పాటు.. ఎస్ ఎఫ్ వోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మాలో ధైర్యాన్ని పెంచిన హైడ్రా శిక్షణ

హైడ్రా శిక్షణలో అనేక విషయాలు తెలుసుకున్నామని యువ ఆపద మిత్ర వాలంటీర్లు తెలిపారు. బయట ప్రపంచాన్ని చూశామన్నారు. ప్రభుత్వ విభాగాలు ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నామని చెప్పారు. ఈ వారం రోజుల పాటు నేర్చుకున్న లైఫ్ స్కిల్స్ జీవితాంతం ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. ప్రమాద సమయంలో గందరగోళానికి గురి కాకుండా.. ఎలా స్పందించాలి,. ఎలా నివారించాలి.. అనే విషయాలు క్షుణ్ణంగా తెలుసుకున్నాం. పాఠ్యాంశాల బోధన కూడా ఇలా జరిగితే.. ఎంతో ఉపయోగంగా ఉంటుందని వాలంటీర్లు తెలిపారు. తరగతి గదిలో విషయాలను విని.. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్‌గా తెలుసుకున్నామన్నారు. ఈ శిక్షణతో మాలో ఎంత ధైర్యం వచ్చింది. మాతో పాటు తోటివారిని రక్షించే విధంగా మేమంతా సిద్ధమయ్యామని సంతృప్తి వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, తోటివారితో ఎలా మాట్లాడాలి ఇలా అనేక అంశాలు తెలుసుకున్నాం.. హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో రెండుసార్లు కలిసే అవకాశం రావడం.. ఈ సందర్భంగా చెప్పిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని వాలంటీర్లు చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వం న్యాయవాదిగా రేగులరాజ్ కుమార్ నియామకం



స్టార్ త్రినేత్రం, వేములవాడ:తెలంగాణ హైకోర్టు భారత కేంద్ర ప్రభుత్వం తరపున వాజ్ లు వాదించేందుకు వేములవాడ గ్రామానికి చెందిన న్యాయవాది రేగుల రాజ్ కుమార్ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమించింది ఈ పదవి మూడేళ్లపాటు కొనసాగుతారు రేగుల రాజ్ కుమార్ హైకోర్టు న్యాయవాదిగా 2016లో కొనసాగుతున్నారు దాంతోపాటు వివిధ బ్యాంకు లీగల్ అడ్వైజర్ గా పనిచేయడం జరిగింది పలు ఆర్గనైజేషన్ లో కూడా లీగల్ అడ్వకేట్ గా కొనసాగుతున్నారు ఈ నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు కి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపన్న కి ధన్యవాదాలు తెలుపుతున్నారు ఈ సందర్భంగావేములవాడవస్తవుడైన రేగుల రాజ్ కుమార్ ను పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అభినందించారు

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి శబరిమలై..యాత్ర మహోత్సవ వేడుకలు..



సార్ త్రినేత్రం, నాగోల్: నాగోల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా శ్రీ రాముల వారి దేవస్థానంలో సోమవారం బండ్లగూడ సన్నిధానం అయ్యప్ప భక్తుల ఇరుముడి శబరిమలై యాత్ర మహోత్సవం ఘనంగా జరిగింది.అయ్యప్ప భక్తులు వారి కుటుంబ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప భక్తి గీతనలు ఆలపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11మంది అయ్యప్ప స్వాములకు సాయినాథ్ పెద్ద గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల పులిమెడకు బయలుదేరారు జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు సాయినాథ్, వికేష్, అరుణ్, గడ్డం స్వామి బోయపల్లి ఉమా మహేష్ గౌడ్, కంఠస్వామి నాగరాజు స్వామి, సాయి పవన్, యశ్వంత్, పోతరాజు, దాత్రికా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు, వారి కుటుంబ సభ్యులకు భిక్ష సమర్పించుకోవడం విశేషం.

## కేసీఆర్ వి అన్నీ జూటాకోర్ మాటలు : ఎంపీ డీకే అరుణ

స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ : కేసీఆర్ వి అన్నీ జూటాకోర్ మాటలేనని ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉండి మూడేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తానని చెప్పాడన్నారు. మూడేళ్లు కాదు పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. దోపిడీ కోసమే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి డిజైన్ మార్చాడని, ప్రాజెక్టు అంచనాలు అడ్డగోలుగా పెంచారని అన్నారు.

కేసీఆర్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే డిజైన్ మార్చేవాడే కాదన్నారు. పాలమూరు రంగారెడ్డిలో జరగాల్సిన దోపిడీ జరిగిపోయిందని కానీ ప్రాజెక్టు మాత్రం పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఆ ప్రాజెక్టుకు కేంద్రం ఎందుకు నిధులు ఇస్తుందని అన్నారు. కేంద్రానికి పాలమూరుకు సంబంధం ఏంటి అని ప్రశ్నించారు. జాతీయహోదా కల్పించాలని కూడా అడగలేదని అన్నారు. పోలవరానికి వచ్చి పాలమూరుకు జాతీయహోదా రాకపోవడానికి కారణం అప్పుడు అధికారంలో ఉన్న కేసీఆర్, యూపీఏ ప్రభుత్వాలనే అని అన్నారు.

## అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి: టి యూ డబ్ల్యూ జె డిమాండ్




- రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి.
- 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ల ముందు ఆందోళనకు పిలుపు

**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్:**

రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ కోశాధికారి పి.యోగనంద్, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విభేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, కోశాధికారి యోగానంద్ లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రెడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. ఐ జేయు నాయకులు భాస్కర్ మాట్లాడుతూ మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, జిల్లా అధ్యక్షులు రాకేష్ రెడ్డి, జిల్లా కోశాధికారి బాపూరావు తదితరులు పాల్గొన్నారు.27 న కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలుప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అప్పటిలోపు ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ప్రకటించారు.

## వేములవాడ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు






స్టార్ త్రినేత్రం,వేములవాడ: వేములవాడ రూరల్ మండలంహనుమాజీపేటగ్రామంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ ఆధ్యాత్మిక సేవ సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారీఈశ్వరియవిశ్వవిద్యాలయం వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ సెంటర్ ఇన్చార్జి బి కే నళిని రైతులకు సన్మానం చేయడం జరిగింది వారికి యోగిక సేంద్రీయ వ్యవసాయం గురించి దానివల్లకలిగేప్రయోజనాల గురించి రైతులకు అర్థం చేయించారు ఈ పద్ధతి వలన రైతులకు ఎక్కువ దిగుబడి వస్తుందని వారికిఅర్థంచేయించారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ మధు, అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓ, హనుమాజీపేట రైతులు 30 మంది పాల్గొన్నారు

## నిర్మల్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




స్టార్ త్రినేత్రం, వేములవాడ: నిర్మల పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుమ్మ సునీల్, రెవరెండ్ ఫాదర్ బాస్కో, డిస్టర్బ్ ఆనర్ గా రెవరెండ్ సిస్టర్ సిల్వెస్టర్ పాల్గొనడం జరిగింది వాళ్లతో పాటుగా కరెస్పాండెంట్ సిస్టర్ క్యాస్పర్, ప్రిన్సిపాల్ సిస్టర్ అరసి, వైస్ ప్రిన్సిపల్ తవమని సిస్టర్, విద్యార్థులు విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొని ప్రోగ్రాం ని చాలా విజయవంతంగా జరుపుకోవడం జరిగింది

## అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం

### అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు : తోట లహరి



స్టార్ త్రినేత్రం, వేములవాడ:శుభాష్ నగర్ నివాసి పోతారం శాంతమ్మ గారు మరణించారని అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపించమనీ ట్రస్ట్ నెంబర్ కు సంటి మహేష్ ఫోన్ చేసి విషయం వివరించగా అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు,అనంతరం వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తూ ఎవరైనా మరణిస్తే వారికి సంబంధిత వెక్తులు గానీ స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459కు ఫోన్ చేసి విషయం వివరిస్తే వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతున్నదని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి అన్నారు.

## మీ ఒప్పందమే మరణశాసనం..

### కేసీఆర్‌కు కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు కౌంటర్

**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :**

కృష్ణా జలాల పంపకాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పై ఇటీవల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (KCR) చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో కేసీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ మంత్రులు ఖండించారు. తాజాగా కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు, మహారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెదిరే శ్రీరామ్ (Vedire Sriram) కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. కృష్ణా జలాలపై (Krishna Water Dispute) కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆయన ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణా నీటి పంపకాల విషయంలో నాటు కేసీఆర్ చేసుకున్న 299 టీఎంసీల అగ్రిమెంటే తెలంగాణకు మరణ శాసనంగా మారిందని వెదిరే శ్రీరామ్ ఆరోపించారు.



గతంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో 811 టీఎంసీలలో కేసీఆర్ 299 టీఎంసీలకు మాత్రమే అగ్రిమెంట్ చేసుకున్నారని దీని వెనుక ఉన్న ప్రయోజనాలు కేసీఆర్ కే తెలియాలన్నారు. కేసీఆర్ నిర్ణయాలే కృష్ణా జలాల్లో పాలమూరుకు తీవ్ర అన్యాయానికి కారణం అయ్యాయని ధ్వజమెత్తారు.

299 టీఎంసీల నీటిని తెచ్చుకున్నప్పటికీ ఆ నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఎన్నికల సమయంలో హడావిడి చేయడం తప్పితే ఏ ఒక్క ఎకరానికి కూడా నీరు చేరలేదన్నారు. రెండు రాష్ట్రాల నీటి కేటాయింపులపై కొత్తగా ట్రిబ్యునల్ వేయడం కేంద్ర ప్రభుత్వం గొప్పతనం అని ఆ ట్రిబ్యునల్ లో ప్రణాళిక బద్ధంగా అడ్వకేట్లను పెట్టుకుని వాదించుకుంటే తెలంగాణకు 650 టీఎంసీలకు నీటి వాటా వచ్చే అవకాశం ఉందన్నారు. 1050 టీఎంసీల నీటిని ఫైస్ గా రెండు తెలుగు రాష్ట్రాలకు నీటిని కేటాయింపు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఈ నూతన ట్రిబ్యునల్ వేస్తే కేసీఆర్ మొన్నటి ప్రెస్ మీట్ లో మాత్రం 1005 టీఎంసీలు డిస్ట్రిబ్యూట్ చేస్తోందని అన్నారన్నారు. నదులకు నడక నేర్పిన కేసీఆర్ ఈ నంబర్లు మరోసారి సరిచూసుకోవాలన్నారు. ట్రిబ్యునల్ ఇరు రాష్ట్రాల మధ్య ఎన్ని నీళ్లు పంపకాలు చేయబోతోందనేది అవగాహన లేని వ్యక్తి పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించారంటే వింతగా అనిపిస్తోందన్నారు.

# ‘ఏ అంశంలోనైనా ఏపీ ఫాస్ట్ లెర్నర్’.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యులు

**స్టార్ త్రినేత్రం, అమరావతి :**

ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ(మంగళవారం) ఉదయం ‘క్వాంటమ్ టాక్ బై సీఎం సీబీఎన్’లో భాగంగా విద్యార్థులతో వర్చువల్ గా సమావేశమయ్యారు. క్వాంటం ప్రోగ్రామ్ లో వివిధ అంశాలను ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 25 ఏళ్ల క్రితం ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ లాగే భారత్ క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది. క్రీస్తు పూర్వం 2500లోనే భారతీయులు అర్బన్ ప్లానింగ్ చేశారు. ఆయుర్వేద, తక్షశిల, నలంద యూనివర్సిటీలు, సిల్క్ రూట్ లాంటి అంశాలను సాధించామని తెలిపారు. గణితంలో జీరోను, అడ్వాన్స్డ్ ఆస్ట్రానమీ లాంటి రంగాల్లో ఎప్పుడో నైపుణ్యాన్ని భారతీయులు సాధించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.భారత్‌కు ఆర్థికంగా బంగారు పిచ్చుక



అనే పేరు ఉండేది. 2 వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం భారత్ నుంచే వచ్చేది. ఇప్పుడు 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం కంటే టెక్నాలజీ అందిపుచ్చుకుని సేవల రంగంలో విప్లవం సాధించాం. వైద్యులు, ఇంజనీరింగ్, ఐటీ నిపుణులు ఇతర దేశాలకు వెళ్లి భారతీయుల నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, జీఎస్టీ లాంటి సంస్కరణలతో అభివృద్ధి పథంలో ఉంటున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయులే వారిలోనూ ఏపీ నుంచి వెళ్లిన వారే ఉన్నారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

ఇప్పుడు మన యువత భవిష్యత్తు మరింత ప్రకాశవంతం గా కనిపిస్తోంది. యువత సమయాన్ని వృధా చేసుకోవద్దని, కేరీర్ పై ఫోకస్ పెట్టాలని సూచించారు. క్వాంటం రంగంలో స్కిల్ రోడ్ మ్యాప్‌నే సిద్ధం చేసుకున్నాం. లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేసుకోవటమే లక్ష్యం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగానే వన్ ఐటీ, ఏఐ యూజ్ కేస్ ద్వారా వీటి విస్తృతిని పెంచుతున్నాం. క్వాంటం అల్గారిథమ్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్ నిపుణులుగా తయారవుతారు. విజన్‌ను అందిపుచ్చుకోవాలని విద్యార్థులను కోరుతున్నాను. భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది. ఏ అంశంలో అయినా ఏపీ ఫాస్ట్ లెర్నర్ అని సీఎం పేర్కొన్నారు. టెక్నాలజీ, ఇన్ఫ్రా డ్రివెన్ ,సస్టైనబుల్, ఫ్యూచర్ రెడీ ఎకనామీ గా భారత్ ఎదుగుతుందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## రాష్ట్రంలో బలహీనపడిన ఈశాన్య రుతుపవనాలు

స్టార్ త్రినేత్రం, ఆంధ్రప్రదేశ్: రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాలు బలహీనపడినట్లు వాతావరణశాఖ వెల్లడించింది. బంగాళాఖాతం నుంచి తూర్పుగాలులు రావడం లేదని, ఫలితంగా రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. రానున్న ఐదారు రోజుల వరకూ రాష్ట్రంలో ఇదే వాతావరణం ఉంటుందని స్పష్ట చేసింది. దీని ఫలితంగా కోస్తా, రాయలసీమల్లో చలితీవ్రత కొనసాగుతుందని తెలిపింది. రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2–3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో అజాగ్రత్త తగదని వారించింది. రానున్న రెండు, మూడు రోజులపాటు చలిప్రభావం కొనసాగుతుందని, మంచు కురుస్తుందని వాతావరణశాఖ తెలిపింది.

## తిరుమల భక్తులకు అలర్ట్.. శ్రీవారి దర్శనానికి సమయం ఎంతంటే?



స్టార్ త్రినేత్రం, తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని నిత్యం వేలాది మంది భక్తులు ద ర్శించుకుంటారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ క్రమంలో నేడు(మంగళవారం) శ్రీవారి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. ఈ తరుణంలో శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులు ఏటీజీహెచ్ వరకు క్యూలైన్లలో వేచి ఉన్నారు.తిరుమల భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ అధికారులు తెలిపారు. క్యూలైన్‌లోని భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా అన్నప్రసాదం, పాలు, తాగునీరు అందిస్తున్నారు. నిన్న(సోమవారం) శ్రీవారిని 60,764 మంది భక్తులు దర్శించుకున్నారు. 33,077 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.01 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

## కోలుకుంటున్న రూపాయి: డాలర్‌తో పోలిస్తే స్వల్ప లాభాల్లో దేశీ కరెన్సీ!

స్టార్ త్రినేత్రం, : గత కొంతకాలంగా వరుస పతనాలతో ఆందోళన కలిగించిన భారత రూపాయి విలువ, మంగళవారం ట్రేడింగ్‌లో నెమ్మదిగా కోలుకుంటోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికన్ డాలర్ బలహీనపడటం, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడులు తిరిగి రావడం రూపాయికి కలిసొచ్చింది. నేడు ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలోనే అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 3 పైసలు పుంజుకుని 89.65 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. చమురు కంపెనీల నుంచి డాలర్కు డిమాండ్ స్వల్పంగా తగ్గడం కూడా రూపాయి రికవరీకి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

అయితే, రూపాయి విలువ గతంలో ఎన్నడూ లేనంతగా 90 దాటి రికార్డు స్థాయి పతనాన్ని చూడటంతో, ప్రస్తుతం ఈ స్వల్ప లాభాలు ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్లలో జోక్యం చేసుకుని డాలర్లను విక్రయించడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చర్యలు తీసుకుంటోంది. రాబోయే రోజుల్లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు, అంతర్జాతీయంగా ముడిచమురు ధరల హెచ్చుతగ్గులపైనే రూపాయి తదుపరి గమనం ఆధారపడి ఉంటుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## పేషెంట్ పై దాడి చేసిన డాక్టర్.. స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి

స్టార్ త్రినేత్రం, హిమచల్ ప్రదేశ్ :రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఓ వైద్యుడు రోగిపై దాడి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళితే.. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ(ఐజీఎంసీ)లో ఈ ఘటన వెలుగు చూసింది. రాష్ట్రంలోని సిమ్లా జిల్లాకు చెందిన అర్జున్ పన్వర్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో చికిత్స కోసం ఐజీఎంసీ ఆసుపత్రికి వెళ్లాడు. ఎండోస్కోపీ కోసం ఆసుపత్రికి వెళ్లిన తర్వాత సిబ్బంది సూచన మేరకు అర్జున్ పన్వర్ కాసేపు రెస్ట్ తీసుకోవడానికి బెడ్‌పై పడుకున్నాడు.ఆ సమయంలో అక్కడికి ఓ వైద్యుడు వచ్చాడు. తనతో అమర్యాదకరంగా ప్రవర్తించాడని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడడని అర్జున్ పన్వర్ ఆరోపించాడు. తాను మర్యాదగా ప్రవర్తించమని కోరినందుకు వైద్యుడు తనపై దాడి చేశాడని తెలిపాడు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన రోగి కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఆవరణలో నిరసన తెలిపారు. ఈ దాడిలో బాధితుడి ముక్కుకు గాయమైంది. బాధితుడు వైద్యుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడని కేసు నమోదైందని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఈ విషయం ప్రజెంట్ సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారడంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ధని రామ్ శాండిల్ స్పందించారు. రోగి పట్ల వైద్యుడి ప్రవర్తనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్ ఇప్పటం పర్యటన వాయిదా



స్టార్ త్రినేత్రం, తాడేపల్లి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేటి(మంగళవారం) ఇప్పటం పర్యటన వాయిదా పడింది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో గతంలో తాను కలిసిన ఇండ్ల నాగేశ్వరమ్మ అనే మహిళకు, మళ్లీ వస్తానని పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం నేడు(మంగళవారం) ఆమెను కలవాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ పర్యటన రద్దయినట్లు జనసేన నేతలు వెల్లడించారు.



## ‘నవ వధూవరులకు శ్రీవారి ఆశీస్సులు’.. టీటీడీ కీలక ప్రకటన

**స్టార్ త్రినేత్రం, తిరుమల :**

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కుటుంబ సమేతంగా తిరుమల ఆలయానికి చేరుకుని.. భక్తి శ్రద్ధలతో శ్రీవారి సేవలో పాల్గొంటారు. ఈ క్రమంలో తాజాగా టీటీడీ శ్రీవారి భక్తులకు కీలక ప్రకటన చేసింది. నూతనంగా వివాహం చేసుకునే పెళ్లి కుమార్తె, పెళ్లి కుమారుడికి శ్రీవారి దీవెనలతో అక్షింతలు, కుంకుమ, కంకణం, శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీపద్మావతీ అమ్మవారి ఫొటోలతో కూడిన ఆశీర్వచనం పత్రిక, ‘కల్యాణ సంస్కృతి’ పుస్తకం టీటీడీ అందిస్తోంది. ప్రతి ఏడాది శుభలేఖ పంపిన లక్షకు పైగా వధువరులకు శ్రీవారి దీవెనలతో కల్యాణం జరుగుతోంది.నూతన వధూవరులు కోటి ఆశలతో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. ఇంతటి విశిష్టమైన వివాహానికి కలియుగ వైకుంఠం శ్రీవేంకటేశ్వరుని ఆశీస్సులు అందితే అంతకన్నా కావాల్సిందేముంది. ఈ మహత్తర అవకాశాన్ని టీటీడీ భక్తులకు కల్పిస్తోంది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల శుద్ధ ప్రతి విభాగం (తపాలా విభాగం) సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ ప్రతి సంవత్సరం లక్షకు పైగా నూతన జంటలకు శ్రీవారి అశీస్సులు అందిస్తున్నారు. ఇందుకు చేయాల్సింది పూర్తి చిరునామాతో వివాహ శుభలేఖను పంపాలి. నూతన వధూవరులు తమ పూర్తి చిరునామాతో ”కార్య నిర్వహణాధికారి, టిటిడి పరిపాలన భవనం, కె.టి.రోడ్డు, తిరుపతి – 517501” పేరిట వివాహ పత్రికను పంపాలి. మరిన్ని వివరాలకు కాల్ సెంటర్ నెం.155257 సంప్రదించగలరని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## ఎలుకలు తింటుంటే చూసుకోవాలి కదా!



**స్టార్ త్రినేత్రం, విజయవాడ :**

విజయవాడలోని కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో వింత పరిస్థితి నెలకొంది. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆసుపత్రి ఆవరణలో ఉన్న హోటల్లో ఎలుకలు రాజ్యమేలుతున్న దృశ్యం ఆ వీడియోలో ఆవిష్కృతమైంది. వివరాల్లోకి వెళ్తే విజయవాడలోని కొత్త ప్రభుత్వాసుపత్రిలో ఓ ప్రైవేట్ హోటల్ ఉంది. దాన్ని డ్వాక్రా కింద కేటాయించినట్లు తెలుస్తోంది. హాస్పిటలుకు వచ్చే పేషంట్ల బంధువులు, ఇతరులకు టిఫిన్స్, భోజనాలను విక్రయించేందుకు హోటల్ కు అనుమతి ఉంది. అయితే హోటల్లో వంట కోసమని సిద్ధం చేసిన నూడుల్స్ ఎలుకల పాలైన ఘటన ఒకటి వెలుగు చూసింది. ఉడకబెట్టి చల్లారెందుకు పక్కన ఉంచిన నూడుల్స్ ను ఎలుకలు గుంపుగా చేరి తినడం కళ్ల ముందు కనిపించింది. అయితే ఓ పీజీ విద్యార్థి ఈ వింతను గమనించారు. ఎలుకరాజులు భలే చక్కగా తింటున్నాయనుకుంటూ వీడియోను చిత్రీకరించారు. దానిని సోషల్ మీడియాలోకి ఎక్కించడంతో ఇదెక్కడి గోలరా బాబు అనుకుంటున్నారు జనాలు. అయితే నిర్వాహణ లోపం కారణంగానే ఇటువంటి దృశ్యం ఆవిష్కృతమైందని పలువురు అంటున్నారు. దీనిపై విచారణ జరిపించి వాస్తవాలను గ్రహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే ఎలుకలు తింటున్న ఆహారాన్ని వినియోగదారులకు వడ్డిస్తుంటే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దీపు చంద్ర దాస్ హత్యపై ఢిల్లీలో నిరసనలు.. బంగ్లాదేశ్ హైకమిషన్ ముట్టడికి విహెచ్‌పి యత్నం



**స్టార్ త్రినేత్రం, డిల్లీ :**

బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న అమానుష దాడులు, దీపు చంద్ర దాస్ అనే వ్యక్తిని అకారణంగా 'మాబ్ లించింగ్' (మూక దాడి) చేసి చంపడాన్ని నిరసిస్తూ ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ సమీపంలో విశ్వహిందూ పరిషత్ , ఇతర హిందూ సంఘాలు భారీ నిరసన చేపట్టాయి. బంగ్లాదేశ్‌లో హిందువుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, అక్కడి ప్రభుత్వం దాడులను అరికట్టడం లో పూర్తిగా విఫలమైందని ఆందోళనకారులు మండిపడ్డారు. దీపు చంద్ర దాస్ హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, హిందూ సమాజానికి భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా వీహెచ్‌పీ కార్యకర్తలు బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఢిల్లీలోని బంగ్లా హైకమిషన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు ముందస్తుగానే భారీగా మోహరించి బారికేడ్లతో వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో భారత ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా వీహెచ్‌పీ, భజరంగ్ దళ్, ఇతర హిందూ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో అప్రమత్తం అయిన పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది.

## రాష్ట్రంలో దారుణం.. ఇద్దరు కుమార్తెలను కాలువలోకి తోసేసిన తండ్రి




**స్టార్ త్రినేత్రం, అనంతపురం :**

రాష్ట్రంలో అమానవీయ ఘటన వెలుగు చూసంది. ఏపీలోని అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం లో దారుణం చోటుచేసుకుంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రే బిడ్డలను దారుణంగా హతమార్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తండ్రి తన ఇద్దరు కుమార్తెలను కాలువలోకి తోసేసి హతమార్చాడు. స్థానికులు ద్వారా సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భారత ప్లేయర్ల తీరుపై ఐసీసీకి ఫిర్యాదు చేస్తాం.. PCB చైర్మన్ కీలక వ్యాఖ్యులు

**స్టార్ త్రినేత్రం, :**

అండర్–19 ఆసియా కప్ ఫైనల్ లో భారత జట్టు పాకిస్తాన్ చేతిలో పరాజయం పాలైన విషయం తెలిసిందే. అయితే, భారత ప్లేయర్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని, వారిపై ఐసీసీ కి ఫిర్యాదు చేస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మెన్ మోహసిన్ నఖ్వీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐసీసీ రూల్స్ ప్రకారం రాజకీయాలకు క్రికెటర్లు దూరంగా ఉండాలని, కానీ భారత ఆటగాళ్లు తమ పట్ల అనుచితంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైదానంలో కూడా తమ ఆటగాళ్లను తరుచూ రెచ్చగొట్టారని తెలిపారు. భారత ఆటగాళ్లపై అధికారికంగా ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని అన్నారు. కాగా, మ్యాచ్ ప్రజెంటేషన్ సందర్భంగా మోహసిన్ నఖ్వీ చేతుల మీదుగా రన్నరప్ మెడల్స్ స్వీకరించేందుకు భారత అండర్–19 జట్టు ఆటగాళ్లు నిరాకరించారు. దీంతో ఐసీసీ అసోసియేట్ డైరెక్టర్ ముబష్శిర్ ఉస్మానీ చేతుల మీదుగా భారత ఆటగాళ్లు మెడల్స్ అందుకున్నారు. ఈ ఘటనపై నఖ్వీ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఇలా నోరుపారేసుకున్నాడు.




# 'వారణాసి' కోసం యుద్ధవిద్య నేర్చుకున్న మహేశ్..

## ట్రైనర్ ఏం చెప్పారంటే!

'వారణాసి'తో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించేందుకు రాజమౌళి , మహేశ్ బాబు సిద్ధమవుతున్నారు. దీని కోసం మహేశ్ బాబు ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఆనకు శిక్షణ ఇచ్చిన ట్రైనర్ పెట్టిన పోస్ట్‌తో ఈ విషయం బయటకు వచ్చింది.రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన కలరిపయట్టు నేర్చుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన హరికృష్ణ మహేశ్‌కు ఈ ట్రైనింగ్ ఇచ్చారు. తాజాగా హరికృష్ణ ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ''నేను గత సంవత్సరం మహేశ్ సర్‌కు శిక్షణ ఇచ్చాను. కానీ సమయం వచ్చేవరకూ ఆ విషయాన్ని బయటపెట్టొద్దని చిత్రబృందం కోరింది. అందుకే ఇప్పటివరకూ వెల్లడించలేదు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు వర్క్ చేస్తానని అనుకోలేదు. మహేశ్‌కు ట్రైనింగ్ ఇవ్వడం చాలా ఆనందాన్నిచ్చింది''''ఈ ఏడాది జనవరిలో వారణాసి షూటింగ్‌కు వెళ్లే ముందే మహేశ్ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నారు. కలరిపయట్టు కూడా అందులో భాగమే. నేను ఆయన కంటే చాలా చిన్నవాడిని కానీ, ఆయన నన్ను గౌరవించిన విధానం చూసి ఆశ్చర్యపోయాను. నేను చెప్పిన ప్రతి పనీ చేసేవారు. మొదట రెండు నెలలు అనుకున్న ట్రైనింగ్ తర్వాత మరికొన్ని నెలలు పొడిగించాం'' అని హరి వెల్లడించారు.గతంలో ఈ యుద్ధ విద్యను 'కాంతర' కోసం రిషబ్, 'ఇండియన్ –2' కోసం కాజల్ నేర్చుకున్నారు. ''కలరిపయట్టు' అనేది ఓ పురాతన కేరళ యుద్ధ కళ. దీనినుంచే కుంగ్ ఫు, కరాటే, తైక్వాండో వంటి ఎన్నో మార్షల్ ఆర్ట్స్ పుట్టుకొచ్చాయి. గెరిల్లా యుద్ధానికి దీన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. దీన్ని సాధన చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా శక్తిని పొందొచ్చు'' అని గతంలో కాజల్ దీనిపై పోస్ట్ పెట్టారు. 'వారణాసి' యాక్షన్ అడ్వెంచర్‌గా రానుంది. మహేశ్ కొన్ని సన్నివేశాల్లో రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా , కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలన్నది రాజమౌళి ప్లాన్.



# ఇంటిపేరునే రౌడీగా మార్చుకున్నోడు..

''కళింగ పట్నంలో ఇంటికొకడు నేను రౌడీనని చెప్పుకు తిరుగుతాడు. కానీ, ఇంటిపేరునే రౌడీగా మార్చుకున్నోడు ఒక్కడే ఉన్నాడు. జనార్ధన.. రౌడీ జనార్ధన'' అంటూ శత్రుమూకలపై కత్తి దూస్తున్నాడు కథానాయకుడు విజయ్ దేవరకొండ. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్నారు. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమాకి 'రౌడీ జనార్ధన' అనే పేరును ఖరారు చేస్తూ సోమవారం హైదరాబాద్‌లో టైటిల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ''బండెడు అన్నం తిని.. కుండెడు రక్తం తాగే రాచ్చసుడి గురించి ఎప్పుడైనా విన్నావా'' అంటూ విజయ్ డైలాగ్‌తో మొదలైన గ్లింప్స్ ఆద్యంతం యాక్షన్ కోణంలో ఆసక్తి కరంగా సాగింది.ఈ సందర్భంగా నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ.. ''విజయ్ దేవరకొండ ఇప్పటిదాకా విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు.దర్శకుడు రవికిరణ్ విజన్‌లోని కొత్తదనాన్ని తెరపైకి తీసుకొచ్చేందుకు చిత్ర బృందమంతా కష్టపడుతోంది. ఈ సినిమాని వచ్చే ఏడాది డిసెంబరులో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం'' అన్నారు.''టైటిల్ గ్లింప్స్ అందరికీ నచ్చిందనుకుంటున్నా. ఈ కథ చెప్పిన కొద్దిసేపటికే విజయ్ ఆ పాత్రలా మాట్లాడటం, రౌడీ జనార్ధనలా ప్రవర్తించడం మొదలు పెట్టేశాడు. ఈ కథ ఎంత బాగుందో.. విజయ్ తూర్పు గోదావరి యాసలో మాట్లాడటం అంతే బాగుంటుంది'' అన్నారు దర్శకుడు రవికిరణ్ కోలా. ఈ కార్యక్రమంలో శిరీష్, డినో శంకర్, ఆనంద్ సి చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# అందం డ్రెస్‌లలో ఉంటుంది.. హీరోయిన్‌లపై శివాజీ కామెంట్స్



హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లలో ఉంటుందని నటుడు శివాజీ అన్నారు. నిండుగా దుస్తులు వేసుకుంటేనే గౌరవం ఉంటుందన్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'దండోరా' డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఈ ఈవెంట్‌లో యాంకర్ డ్రెస్ సెన్స్ బాగుందని చెప్పిన శివాజీ హీరోయిన్‌ల దుస్తుల గురించి మాట్లాడారు. ''నటీమణులు కొంచెం డ్రెస్ సెన్స్ పాటించాలి. ఇలా చెబుతున్నందుకు ఏమనుకోవద్దు. మీ అందం మొత్తం నిండుగా వేసుకొనే దుస్తుల్లోనే ఉంటుంది. ఫ్యాషన్ దుస్తులు వేసుకున్నప్పుడు అందరూ బాగున్నాయనే అంటారు. కానీ, లోపల తిట్టుకుంటారు. స్త్రీ అంటే ప్రకృతి. ఎంత అందంగా ఉంటే అంత గౌరవం పెరుగుతుంది . మా అమ్మ.. అంటే నటి సావిత్రి ఇప్పటికీ నిండైన రూపంతో గుండెల్లో కనబడుతూ ఉంటుంది. అప్పట్లో సౌందర్య ఈ జనరేషన్‌లో రష్మిక చక్కగా ఉంటారు. గ్లామర్ ఉండాలి.. కానీ దానికి ఒక హద్దు ఉండాలి. స్వేచ్ఛ అనేది అదృష్టం. దాన్ని కోల్పోవద్దు. ప్రపంచ వేదికలపై కూడా చీర కట్టులో వచ్చినవారికే విశ్వసుందరి కిరీటాలు వచ్చాయి'' అని శివాజీ అన్నారు.



# నారీ నారీ.. నవ్వుల మురారి




ఈ సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు శర్వానంద్. ఆయన హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. వచ్చే ఏడాది జనవరి 14న సాయంత్రం నుంచి ప్రీమియర్ షోలతో ఈ చిత్ర సందడి మొదలు కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. ''పెళ్లి కూతుర్ని తీసుకురావడానికి వెళ్తున్నాను'' అంటూ శర్వానంద్ చెప్పే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగింది. ఒకే ఆఫీస్‌లో ఉంటూ ఇటు ప్రేమించి పెళ్లి చేసుకోబోయే అమ్మాయికి.. అటు మాజీ ప్రేయసికి మధ్య నలిగిపోయే కుర్రాడిగా శర్వా పాత్రని తీర్చిదిద్దిన తీరు ఆసక్తిరేకెత్తించింది. మరి వాళ్లిద్దరితో తనెలాంటి తిప్పలు పడ్డాడు? ఆఖరికి ఎవర్ని పెళ్లి చేసుకున్నాడు? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. ''ఈ సినిమా పొట్టపగిలి నవ్వేలా ఉంటుంది. దీన్ని అందరూ తప్పకుండా థియేటర్లలో చూడండి. చాలా ఎంజాయ్ చేస్తార''న్నారు. ఈ చిత్రానికి సంగీతం: విశాల్ చంద్ర శేఖర్, కథ: భాను బోగవరపు, ఛాయాగ్రహణం: జ్ఞానశేఖర్ వీఎస్, యువరాజ్.

# ప్రతిక్షణం మనమేంటోగుర్తుచేస్తేనే...!

''చిత్రపరిశ్రమకు జ్ఞాపకశక్తి చాలా తక్కువ.. మీరు కొన్ని రోజులు కనిపించకపోతే మిమ్మల్ని మర్చిపోతార''ని అంటోంది బాలీవుడ్ నాయిక చిత్రాంగద సింగ్. మీరు చేసే పనిని, మీరేం చేయగలరో అనేది ఇక్కడ ప్రతిక్షణం ప్రేక్షకులకు గుర్తుచేస్తూనే ఉండాలని చెప్తోంది. ప్రస్తుతం అగ్రహీరో సల్మాన్ ఖాన్ సరసన 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'లో నటిస్తున్న కథానాయికీమె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తొలినాళ్లలో పెద్ద ప్రాజెక్టులకు నో చెప్పడం వల్ల అవకాశాలు ఎలా చేజారిపోయాయో పంచుకుంది. ''గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్' సినిమాలో నటించే అవకాశాన్ని తిరస్కరించాను. 'తను వెడ్స్ మను'కి కూడా నో చెప్పాను. ఇది కంగనా కెరీర్‌లోనే మైలురాయిగా మారింది. ప్రారంభంలో చాలా మంది మాటలు విని ప్రాధాన్యం లేని చిత్రాల్ని ఎంపిక చేసుకున్నా. షారుక్ ఖాన్‌తో కలిసి 'చల్తే చల్తే' సినిమాలో నటించే అవకాశాన్ని చేజార్చుకున్నా. ఇలా నా ఆలోచనలకు కాకుండా వేరే వాళ్ల మాటలకు విలువ ఇచ్చి ఎన్నో గొప్ప చిత్రాల్ని తిరస్కరించాన''ని అంది చిత్రాంగద.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY DHEEKONDA SHIVAKRISHNA, PRINTER TELUKALA BHASKAR REDDY, PRINTED AT RAINBOW OFFSET PRINTERS,6-8-142, SAGARA VEEDHI CHOWRASTHA, HANUMAKONDA, WARANGAL,TELANGANA-506001.PUBLISHED AT: H.NO: 7-37, ZAFFERGADH ROAD, WARDHANNAPET, WARANGAL, TELANGANA- 506313.
EDITOR: DHEEKONA SHIVAKRISHNA. PRGI NO: TGTEL/25/A0438, CELL: 9700950084, 9948206302, email: startrinethram28@gmail.com